53

ఆర్.సి.నెం. 3800/92/ఎ1

విషయము నెం. 158

విషయము:- సిబ్బంది, నగరాభివృద్ధి సంస్థ - విజయనగరంలో జోనల్ కార్యాలయము ఏర్పాటు చేయుట గురించి.

....

విజయనగరంనకు చెందిన నగరాభివృద్ధి సంస్థ డైరెక్టరు అయిన శ్రీ కె.గౌరీశంకర్‌గారు వారి లేఖ తే.15-6-92 లో విజయనగరంలో నిర్మాణములో నున్న ఆనందగజపతి ఆడిటోరియం, రింగ్ రోడ్డు నిర్మాణం, బాబామెట్ట, కనపాక అయ్యన్నపేట లేఅవుట్లలోని స్థల కేటాయింపులు, రాజీవ్ మునిసిపల్ స్టేడియం మొదలగు అభివృద్ధి కార్యక్రమముల దృష్ట్యా వచ్చు దరఖాస్తులను, విజ్ఞప్తులను స్వీకరించుటకు నగరాభివృద్ధి సంస్థ కార్యాలయమును విజయనగరంలో ఏర్పాటు చేయవలసినదిగా కోరియున్నారు.

అందుచేత విజయనగరంలోని నగరాభివృద్ధి సంస్థకు చెందిన బాలాజీ వ్యాపార సముదాయములో ప్రణాళికా విభాగమునకు చెందిన ఒక అధికారిని అను సంధానాధికారిగా, ఒక గుమస్తా, మరియు ఒక అటెండరులతో విజయనగరంలో జరుగు అభివృద్ధి కార్యక్రమములు, విజయనగరంలోని మునిసిపల్ ఏరియా మరియు పరిసర ప్రాంతములలోని పంచాయితీల అభివృద్ధి నియంత్రణ దృష్ట్యా ఒక కార్యాలయమును ఏర్పాటు చేయ ప్రతిపాదించబడినది.

అందుచేత సదరు విషయమును ఆమోదించుటకు నగరాభివృద్ధి సంస్థ ముందు ఉంచడమైనది.

158. ఆమోదించవడమైనది.